# సుస్థిర వ్యవసాయంపై జాతీయ మిషన్

## (NMSA)

# వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD)

## 1. ప్రాథమిక సమాచారం

ఆంధ్రప్రదేశ్‌లోని నికర సాగుబడి విస్తీర్ణంలో 52 శాతం వర్షాధార వ్యవసాయం క్రిందనే ఉన్నది. ఈ ప్రాంతమంతా తక్కువ వర్షపాతంతో, వర్షపాతమున్నా అప్పుడప్పుడు పడి, వచ్చిన వర్షం నీరు నిల్వ కాకుండా ఎక్కువ వృధా అవుతుంది. అలాగే క్రమేణా నేల క్షీణత ఎక్కువగా ఉండును. సంవత్సరములో చాలా భాగం కరువు బారిన పడుచుండును. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్షాధార ప్రాంతాలను అభివృద్ధిపరచుటకోసం తగిన ప్రాముఖ్యతనిస్తుంది. అంతేగాక లభ్యమైన ప్రకృతి వనరులను ఎక్కువగా ఉపయోగించుకొనుచు సుస్థిర పద్ధతిలో రైతులకు జీవనోపాధిని, ఆర్థిక స్థిరత్వాన్ని అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది.

వర్షాధార వ్యవసాయం కష్ట సాధ్యం. ఎందుకంటే, ఈ వ్యవసాయం వాతావరణ పరిస్థితులపైన ఆధారపడును. ఇటీవల సంభవించిన వాతావరణ మార్పులు రైతులలో ఆందోళన కల్గించుచున్నవి. వాతావరణ పరిస్థితులలో ఏర్పడే మార్పుల వలన కలుగు నష్టాలను తగ్గించుటకు, రైతులకు అవసరమైన అవకాశాలను కల్పించి వ్యవసాయం ద్వారా ఎక్కువ రాబడి వచ్చునట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకృతి వనరులను వీలైనంత సమర్థవంతంగా ఉపయోగించుకొనుచూ. వేర్వేరు అవకాశాలను కల్పించవలెను. ఈ సందర్భంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) ప్రణాళిక మన రాష్ట్రంలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత వహిస్తుంది.

1. 2014-15 సంIIలో కేంద్ర ప్రభుత్వం జాతీయ సుస్థిర వ్యవసాయం కొరకు ప్రవేశపెట్టిన / జాతీయ మిషన్‌లో భాగంగా వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD)కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం, యితర కార్యక్రమాల సమన్వయంతో సమగ్ర పంటల సాగు పద్ధతిని ప్రోత్సహించుటకు, విలువలు జోడింపు కొరకు అభివృద్ధి చర్యలు చేపట్టి మెట్ట సాగు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచి, తక్కువ వర్ష పాతం లేదా వర్షాభావ పరిస్థితుల్లో కూడా / తట్టుకోగల శక్తిని పెంచుటకు దోహదపడుతుంది.

## ఆచరించాల్సిన విధానం

2. ఈ కార్యక్రమం క్రింద బడ్జెట్ కేటాయింపులు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, 60:40 నిష్పత్తిలో విడుదల చేయడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని ఒక సముదాయం ప్రాతిపదిక పద్ధతిలో, సమగ్ర వ్యవసాయ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని, అభివృద్ధిని సాధించుటకు చేపట్టడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం అమలుతో ఈ దిగువ తెలిపిన అంశాలను పాటించవలెను.

- ఈ వ్యవసాయ మిషన్ అమలు పరచుటలో, మార్గదర్శకాలలో నిర్దేశించిన మేర విలువల ప్రామాణికాలు, ప్రోత్సహక పరిమితులు మరియు అవలంబించవలసిన యితర పద్ధతులను తు.చ. తప్పకుండా పాటించవలెను.
- సముదాయాలను గుర్తించి, ఎంపిక చేయుట మరియు సముదాయాల ఆధారిత సాగు విధానాలను రూపొందించవలయును. సవివరమైన ప్రాజెక్టు నివేదికలను అన్ని విధాలా విశ్లేషించి, రైతుల అవసరాల కనుగుణంగా తయారు చేసుకోవాలి. వార్షిక కార్యాచరణ ప్రణాళికల్లో ఏవైనా చిన్న, చిన్న మార్పులు అవసరమైన యెడల, డిపార్టుమెంటుకు తెలియపరచవలెను.

- సముదాయక ప్రణాళికలో గ్రామం, మండలం, జిల్లా, లబ్ధిదారుల వివరాలు సవివరంగా పొందుపరచవలెను. ఈ వివరాలను రాష్ట్ర డిజిటల్ పటంలో, సముదాయాల డిజిటల్ ఉనికిలో తెలియజేయాలి.
- పొలం చుట్టూ పొద చెట్లు, పండ్ల చెట్లు నాటుటను మరియు పొలంలోని గట్లపైన, నీటి కుంటల గట్లపైన మొక్కలు నాటుటను ప్రోత్సహించాలి. దీనివల్ల రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, పంటల విధానాన్ని సాగు పద్ధతుల విధానంగా మార్చవచ్చును.
- ఎలాగైనా, ఈ కార్యక్రమాలన్ని వాస్తవంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వనరుల కేటాయింపుల మేర చేపట్టడం జరుగుతుంది.

## సముదాయాల ఆధారిత పద్ధతి ఆచరణ

ఒక్కో సముదాయం కనీసం 100 హెక్టార్లు మెట్ట సాగు కలిగి ఉండాలి. దీన్ని సాధ్యమైనంత వరకు ఒకటి, రెండు గ్రామాల పరిధిలో చేపట్టాలి. ఒక్కో సముదాయం ఒక ప్రత్యేక సమగ్ర వ్యవసాయ విధానాన్ని కలిగి ఉండవచ్చును. వాస్తవంగా, ఒక్కో సముదాయంలో, ఒకే వ్యవసాయ విధానం అమలు కాకపోవచ్చును. కాని ఏదైతే ఒక వ్యవసాయ విధానం ఎక్కువ స్థాయిలో అమలవుతుందో, సామాజిక మరియు సాంప్రదాయ సామూల్యతల ఆధారంగా ఆ విధానానికి ప్రాముఖ్యం ఇవ్వవచ్చును. ఆ విధంగానే ప్రణాళికలు రచించడం జరుగుతుంది.

## 2.1 సముదాయాల ఎంపిక నిబంధనలు

ఎ) సముదాయాలు, సేంద్రియ వ్యవసాయం, జాతీయ ఆహార భద్రత మిషన్ మరియు జాతీయ నూనె గింజల మిషన్ అమలు కొరకు ఎంపిక చేసిన ప్రాంతంలో సమిళీకృత పరచి ఎంపిక చేసుకోవాలి, ఎందుకంటే, వాటివల్ల ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు ఖర్చును తగ్గించడం కాకుండా, రసాయన రహిత ఆహార ఉత్పత్తులను పండించవచ్చును. ఈ కార్యక్రమాల ద్వారా పంటల సాగు వనరులను సమీకరించుకొని, ఆదాయాన్ని పెంపొందించు కొనుటకు ఉద్యాన పంటలు, పశుగణాభివృద్ధి, వ్యవసాయ భూముల్లో అటవీ మొక్కలను పెంచుకొనే కార్యక్రమాలకు జాతీయ సుస్థిర వ్యవసాయ పథకంలో వనరులను వాడుకోగలరు.

బి) ఈ కార్యక్రమం నీటి పరీవాహక ప్రాంత అభివృద్ధికి అదనంగా చేపట్టబడే కార్యక్రమం. కాబట్టి ఏ గ్రామాల్లోనైతే ఎక్కువగా నీటి పరీవాహక ప్రాంత కార్యక్రమాలు చేపట్టి, పూర్తయ్యాయో, లేదా అమల్లో ఉన్నాయో, వాటిని ఎంపిక చేయడం జరుగుతుంది.

సి) ఏ గ్రామాల్లోనైతే శాశ్వత నీటి వనరుల భద్రత లేదో అటువంటి గ్రామాలు.

డి) వ్యవసాయ విధానాల అభివృద్ధికి మరియు రైతుల నుంచి స్పందన లభించే గ్రామాలు.

## 2.2 కార్యక్రమాల ప్రాధాన్యత

2.2.1 పలు నీటి పరీవాహక ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సమగ్ర నీటి పరీవాహక ప్రాంత అభివృద్ధి కార్యక్రమం కూడా రాష్ట్రంలో అమలవుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా, జిల్లాల్లో భూ మరియు నీటి సంరక్షణ

చర్యలు, ఉదా: సమాంతర గట్లు ఏర్పరచుట, వాలుగట్లు, వాగుల మరమ్మత్తులు, సమాంతర కందకాలు, రాయితీపై చేపట్టడం జరుగుతుంది.

2.2.2 భూ సంరక్షణ కొరకు నాగళ్ళ ద్వారా లో దుక్కులు చేయుట, పొలాల చుట్టూ కందకాలు తవ్వడం ద్వారా వర్షపు నీటిని నీటి కుంటలకు సాఫీగా మళపడం, వెడల్పైన పరుపు పట్టీలు, సాళ్ళ పద్ధతిలో సాగు చేసుకోవడం వంటివి చేపట్టాలి. అదనపు వర్షపు నీటిని ఒడిసి పట్టు కొనేందుకు కావలసిన నీటి కుంటలను రైతుల కమతాల్లో నిర్మించుటకు తగు అనుమతులివ్వాలి. అలాగే గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని సమీకృత పరచుకొని కూడా వీటిని చేపట్టవచ్చును.

2.2.3 సమీకృత వ్యవసాయ విధానం ద్వారా, ఉద్యాన పంటలు, పశుగణాభివృద్ధి, పాడి అధారిత సాగు పద్ధతులు, మరియు వనాలు పెంచుట వంటి కార్యక్రమాలు చేపట్టవచ్చును.

2.2.4 పంటల ఉత్పత్తికి మరియు పంటల సాగు విధానంలో పంట మార్పిడికి నీరు అత్యంత కీలకమైన వనరు. అందువలన ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన ద్వారా నీటి పైపుల ద్వారా నీటిని చేరవేయుట, బిందు మరియు తుంపర్ల సేద్యంతో సమీకృత పరచుట, షేడ్‌నెట్‌ల క్రింద నారు మళ్ళు పెంచుట మరియు కోతల తర్వాత నిల్వ సదుపాయాలకు ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది.

## 2.3 ఆచరణ విధానం

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం (RAD) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తుంది. ఈ కార్యక్రమం యొక్క ప్రణాళిక రూపొందించి, అందులోని అంశాలను అమలు పరచుటకు, పర్యవేక్షించుటకు, వ్యవసాయ కమీషనరు అన్ని అంశాలపైన తగు చర్య గైకొందురు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర స్థాయి కమిటీ జాతీయ స్థాయిలో సుస్థిర వ్యవసాయ మిషన్ పర్యవేక్షించెదరు.

జిల్లా వార్షిక కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జిల్లా మిషన్ కమిటీ మంజూరు చేయడం జరుగుతుంది. జిల్లా కమిటీ ఈ పథకంలోని అన్ని అంశాల అమలుకు మార్గదర్శకాలను రూపొందించి పర్యవేక్షించడం జరుగుతుంది.

సబ్ మిషన్ స్థాయిలో వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, ఉప సంచాలకులు, క్షేత్ర స్థాయిలో ఈ అంశాలను సమన్వయ పరచుకొని పర్యవేక్షించడం జరుగుతుంది. సముదాయ స్థాయిలో వ్యవసాయ అధికారి వివరణాత్మక ప్రణాళిక నివేదికను క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు రైతుల భాగస్వామ్యంతో రూపొందించుకొని, జిల్లా స్థాయి కమిటీ ఆమోదం సమర్పించెదరు.

## వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం అమలుకు మార్గదర్శకాలు

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కేవలం పంట సాగుబడికి వనరులు పంపిణీ చేయు పథకం కాదు. భారత ప్రభుత్వం మంజూరు చేసిన మార్గదర్శకాలను అనుసరించి సమగ్ర వ్యవసాయ సాగుకు (IFS) అవసరమైన మొత్తం ఉత్పత్తి ఖర్చులను రైతు/లబ్దిదారునికి ఇవ్వవలెను.

1. ఎంపిక చేసిన గ్రామ సమూహం నందు రైతు/లబ్దిదారుడు తాను చేపట్టదలచిన సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి

మరియు ఖర్చు వివరాలతో కూడిన దరఖాస్తును వ్యవసాయ అధికారికి ఇవ్వవలెను. విలువ జోడించిన ఉత్పత్తులు మరియు పశువులు కొనుగోలు చేయునపుడు రాయితీ మినహాయించి రైతు చెల్లించవలసిన మొత్తం వివరాలను దరఖాస్తులో నింపవలెను.

లబ్ధిదారుల తరపున సంబంధిత సహాయ వ్యవసాయ సంచాలకులు ( ADA, SC) సమగ్ర వ్యవసాయ సాగుకు కావలసిన వనరులు మరియు విలువ జోడించిన ఉత్పత్తులు, పశువులు కొనుగోలు చేసి వాటిని తిరిగి లబ్ధిదారునికి ఇవ్వవలెను. సంస్థకు చెల్లించవలసిన రాయితీని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఇచ్చుటకు ఉప వ్యవసాయ సంచాలకులు వారు సిఫార్సు చేయవలెను.

2. ఉత్పాదకాల యొక్క ధరలను సహాయ వ్యవసాయ సంచాలకుల వారు పరిశీలించి ధృవీకరించవలెను. నీటి సరఫరా చార్జీలను కూడా సమగ్ర వ్యవసాయ సాగు ఖర్చులో కలుపుకొనవచ్చును. (సహాయ వ్యవసాయ సంచాలకుల ఆమోదం అవసరము)

3. పంట ఉత్పాదకాల కొనుగోలు బిల్లును మరియు సమగ్ర వ్యవసాయ సాగుకు లబ్ధిదారుడు చేపట్టిన పనులకు సంబంధించిన రసీదును వ్యవసాయ అధికారికి ఇవ్వవలెను. ఈ వివరాలను వ్యవసాయ అధికారి రిజిష్టర్‌లో నమోదు చేయవలెను. సమగ్ర వ్యవసాయ సాగుకు సంబంధించిన అన్ని ఖర్చుల వివరాలు లబ్ధిదారుని వారీగా M book / రిజిష్టరులో వ్యవసాయ అధికారి పొందుపరచవలెను. ప్రతీ గ్రామ సమూహంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) క్రింద చేపట్టిన పనులను సహాయ వ్యవసాయ సంచాలకులు 50 శాతం, ఉప వ్యవసాయ సంచాలకులు 25 శాతం మరియు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు 5 శాతం తనిఖీ చేయవలెను.

4. తనిఖీ జరిగిన పిమ్మట వ్యవసాయ అధికారి సిఫార్సు మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు లబ్ధిదారునికి అందించవలసిన సహకారం / రాయితీ కొరకు మంజూరు చేయవలెను. ఫోటోగ్రాఫ్‌లతో కూడిన డాక్యుమెంటేషన్ తప్పనిసరి. ధర ప్రయోజనాల నిష్పత్తిని ప్రతీ లబ్ధిదారునికి తయారు చేయవలెను. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంలో అన్ని కార్యకలాపాల వివరాలను డిజిటలైజ్డ్ మ్యాప్‌లో సూచించవలెను. ఈ సమాచారంను సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రధాన కార్యాలయమునకు తెలుపవలెను.

5. లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో నగదు జమచేసే ముందు M bookలో సహాయ వ్యవసాయ సంచాలకులు నమోదు చేసిన పనుల వివరాలను ఉప వ్యవసాయ సంచాలకులు పరిశీలించి ధృవీకరించవలెను.

6. జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు P.D. ఖాతానుండి నగదును ఆన్‌లైన్ ద్వారా ఆధార్ అకౌంట్‌తో అనుసంధానించబడిన లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయవలెను.

7. లబ్ధిదారులకు అందజేసిన రాయితీ వివరాలను వర్గాల వారీగా (ఎస్‌సి, ఎస్‌టి, బిసి, జనరల్, పురుషులు, స్త్రీలు) పొందుపరచి ప్రతీ నెలా నివేదికను డైరెక్టర్ వారి కార్యాలయమునకు పంపవలెను.

8. లబ్ధిదారుల వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో పెట్టవలెను. గ్రామ సర్పంచ్‌కి, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయవలెను.

## 2018-19లో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) యొక్క సంవత్సర ప్రణాళిక

క్లస్టర్ల సంఖ్య : 130 అమలవుతున్న జిల్లాలు : 10

(రూ. లక్షలలో)

| క్ర. సంఖ్య | వివరాలు | యూనిట్ | అంచనా వ్యయం | సహాయం (శాతం) | అర్హత సహాయం (రూపాయలలో) | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | భౌతికం | ఆర్థికం |
| I | సమగ్ర వ్యవసాయ వ్యవస్థ (IFS) | | | | | | |
| | ఉద్యాన ఆధారిత వ్యవసాయ వ్యవస్థ | హెక్టార్ | 50000 | 50 | 25000 | 6971 | 1729.35 |
| | పశు సంపద ఆధారిత వ్యవసాయ వ్యవస్థ | హెక్టార్ | 100000 | 50 | 40000 | 6722 | 1613 |
| | వ్యవసాయ -వన ఆధారిత వ్యవసాయ వ్యవస్థ | హెక్టార్ | 30000 | 50 | 15000 | 6309 | 894.85 |
| | ఉప మొత్తం | | | | | 20002 | 4237.22 |
| II | విలువ పెంపు మరియు వనరుల పరిరక్షణ | | | | | | |
| | కోతల అనంతరం నిల్వ వసతులు | సంఖ్య | 400000 | 50 | 200000 | 398 | 716 |
| | మొక్కల కట్టలు | హెక్టార్ | 8000 | 50 | 4000 | 1629 | 65.12 |
| | ఉప మొత్తం | | | | | | 781.12 |
| | మొత్తం (I + II) | | | | | | 5018.34 |
| III | నిర్వహణ ఖర్చు | 5% | | | | | 250.92 |
| | మొత్తం | | | | | | 5269.26 |

## 2018-19 సం॥లో జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళిక

రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్ నోడల్ డిపార్ట్‌మెంట్ : వ్యవసాయశాఖ పథకం : వర్షాధార ప్రాంత అభివృద్ధి

(రూ. లక్షలలో)

| క్ర. సంఖ్య | జిల్లా | క్లస్టర్ల సంఖ్య | సమగ్ర వ్యవసాయ | | విలువ పెంపు మరియు వనరుల పరిరక్షణ | | నిర్వహణ ఖర్చు | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | భౌతికం | ఆర్థికం | భౌతికం | ఆర్థికం | | భౌతికం | ఆర్థికం |
| 1 | శ్రీకాకుళం | 8 | 800 | 309 | 10 | 20 | 16.45 | 800 | 345.45 |
| 2 | విజయనగరం | 6 | 455 | 111.5 | 8 | 16 | 6.38 | 455 | 133.88 |
| 3 | విశాఖపట్నం | 5 | 959 | 297.8 | 25 | 50 | 17.39 | 959 | 365.19 |
| 4 | తూర్పు గోదావరి | 8 | 130 | 79 | 4 | 8 | 4.35 | 130 | 91.35 |
| 5 | ప్రకాశం | 9 | 3884 | 645.75 | 62 | 124 | 38.49 | 3884 | 808.24 |
| 6 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 6 | 2062 | 277 | 42 | 84.58 | 18.08 | 2062 | 379.66 |
| 7 | చిత్తూరు | 24 | 2616 | 564 | 62 | 124.54 | 34.43 | 2616 | 722.97 |
| 8 | అనంతపురము | 16 | 2926 | 570.52 | 24 | 48 | 30.93 | 2926 | 649.45 |
| 9 | వై.ఎస్.ఆర్. కడప | 30 | 3200 | 672.05 | 96 | 192 | 43.2 | 3200 | 907.25 |
| 10 | కర్నూలు | 18 | 2970 | 710.6 | 57 | 114 | 41.23 | 2970 | 865.83 |
| | మొత్తం | 130 | 20002 | 4237.22 | 390 | 781.12 | 250.93 | 20002 | 5269.27 |

# ప్రధానమంత్రి కృషి సించాయి యోజన

వ్యవసాయ ఉత్పాదకతను పెంచే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం **'ప్రతీ పొలానికి నీరు'** మరియు **'ప్రతీ చుక్కనీటితో ఎక్కువ పంట'** అనే దృక్పథంతో నీటి వనరులను సమకూర్చుకొని వాటి పంపిణీ యాజమాన్యం, క్షేత్ర వినియోగం మరియు విస్తరణ కార్యక్రమాల సమూల పరిష్కారంతో ప్రస్తుతం అమలులో ఉన్న

1. తీవ్రతర నీటి ఉపయుక్త కార్యక్రమం
2. సమీకృత నీటి పరివాహక యాజమాన్య కార్యక్రమం
3. క్షేత్ర నీటి యాజమాన్యం

కార్యక్రమాలను సమ్మిళితం చేసి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

## ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (PMKSY)

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన – ఇతర ప్రమేయాల కార్యక్రమం రాష్ట్రంలో, నీటి సంరక్షణ పనులు, అనావృష్టి నివారణ చర్యలు, నీటి పరివాహక కార్యక్రమాల ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుటకు (ప్రతీ నీటి బొట్టుకు ఎక్కువ పంట) వ్యవసాయశాఖ ద్వారా అమలు చేయబడుచున్నది.

ఈ కార్యక్రమాలు అమలౌతున్న ప్రాంతాల్లో, రైతులకు సామర్థ్య పెంపుదల, శిక్షణ మరియు విజ్ఞానయాత్రలు, ప్రదర్శనా క్షేత్రాలు, పొలంబడి, సమర్థ నీటిని వినియోగం మరియు పంటల యాజమాన్య పద్ధతులు మరియు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారాలు, ప్రదర్శనలు, క్షేత్ర దినోత్సవాలు, చిన్న చిన్న సినిమాలు ప్రదర్శించడం వంటి విస్తరణ కార్యక్రమాలు ప్రాజెక్టు సంచాలకులు, 'ఆత్మ'వారి ద్వారా నిర్వహింపబడుచున్నవి. దీని కొరకు 2015-16 మరియు 2016-17 సంవత్సరాల్లో రూ. 474.20 లక్షలు విడుదల చేయడం జరిగింది. ఈ లక్ష్యాలు సాధించేందుకు 'ఆత్మా', ప్రాజెక్టు సంచాలకులు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయవలసి ఉంటుంది.

## 2017-18 సంవత్సరంలో ఈ కార్యక్రమం ప్రగతి

| | |
|---|---|
| విడుదల చేసిన నిధులు | : రూ. 15333.33 లక్షలు |
| ఖర్చు చేసిన మొత్తం | : రూ. 15333.00 లక్షలు |
| లబ్ధి పొందిన రైతులు | : 1,14,700 |
| నీటి వినియోగ సామర్థ్య పెంపుదల | : 1,72,020 హెక్టార్లు |

ఈ కార్యక్రమం క్రింద దిగువ తెలిపిన పనులు చేపట్టబడినవి

1. నీటి కుంటలు, ఊట చెరువులు మరియు చెక్ డ్యాములు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలు
2. వర్షపు నీరు అదనంగా ఉన్నపుడు, ఆ నీటిని నిల్వ చేసుకొనేందుకు కావలసిన అదనపు నీటి నిల్వ నిర్మాణాలు
3. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు, ఉపయోగపడే డీజిల్ ఆయిల్ పంపు సెట్లు, నీటిని తీసుకెళ్ళే పైపుల సరఫరా వంటి చర్యలు.

## 2018-19 సంవత్సరపు వార్షిక కార్యాచరణ ప్రణాళిక

కేంద్ర వ్యవసాయ శాఖ వారి లేఖ ఎఫ్.నెం. 17-2/2018, ఆర్.ఎఫ్, ఎస్ -3లో, ఈ కార్యక్రమం ప్రధానంగా సూక్ష్మ నీటిసాగు క్రింద ఎక్కువ విస్తీర్ణాన్ని తీసుకురావడానికి ఉద్దేశింపబడినదని తెలియజేసింది. అందువల్ల ఈ కార్యక్రమం క్రింద, నీటిని ఒడిసి పట్టు లేదా నీటి సంరక్షణ పనులు, సూక్ష్మ నీటి సాగుతో జోడింపజేసి లేదా అంతర్భాగామైనపుడు వాటిని ప్రోత్సహించడం జరుగుతుంది. ఇవి ఈ సూక్ష్మ నీటిసాగు సమీకృత పరచనపుడు, ఒకవేళ ఈ నీటి సంరక్షణ చర్యలు వేర్వేరుగా చేపడితే వాటికి ఈ పెట్టుబడి లభించదు. తదుపరి, ఈ సూక్ష్మ నీటిసాగుకు, 2018-19 సంవత్సరం నుండి ఒక నోడల్ డిపార్టుమెంటును నియమించడం జరుగుతుంది. ఉదా: ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుంది. ఉద్యాన శాఖ, నీటిని ఒడిసి పట్టే మరియు నీటి సంరక్షణ పనులకు సంబంధించిన నిధులను వ్యవసాయ శాఖకు బదిలి చేస్తుంది. 2018-19 సంవత్సరానికి గాను రూ. 60 కోట్లు కేంద్ర వాటాగా మరియు రూ. 40 కోట్లు రాష్ట్ర వాటాగా ఈ కార్యక్రమ ప్రణాళిక తయారు చేయుటకు మరియు సూక్ష్మ నీటిసాగుతో సమన్వయ పరచుటకు చేపట్టే పనులకు గాను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే పనులు దిగువ అనుబంధాలలో ఇవ్వబడ్డాయి.

### కార్యాచరణ విధానాలు

- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని, 2018-19 సంవత్సరంలో, వర్షపు నీటిని ఒడిసి పట్టు కొనే మరియు వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాలను సూక్ష్మ నీటిసాగుకు అనుసంధాన పరచి లేదా అందులో అంతర్భాగంగా చేపట్టినపుడే వీటిని అమలుచేయుటకు వీలవుతుంది.
- జిల్లా సంయుక్త సంచాలకులు, ఈ కార్యక్రమం క్రింద విడుదలైన నిధులను, ఎక్కడైతే వీటిని సూక్ష్మ నీటిసాగులో సమీకృత పరచారో అటువంటి మండలాలకు కేటాయించి, ఈ నిధుల వినియోగాన్ని క్షుణ్ణంగా సమీక్షించవలెను.
- చెక్ డ్యాములు, ఊట చెరువులు, నీటి కుంటలు మరియు భూగర్భ జాలాల నిల్వ పెంపుదల వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను, వ్యవసాయ శాఖ ద్వారా వారికి అనుమతింపబడిన పరిమితులకు (రూ.50,000) లోబడి చేపట్టవచ్చును. పరిమితికి మించిన పనులను చిన్న నీటి వనరుల శాఖ లేదా పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించవచ్చును. ఈ పనుల అంచనాలను తయారు చేయించి, వాటికి కావలసిన మొత్తాన్ని, జిల్లా కలెక్టరు గారి ఆమోదంతో సంబంధిత శాఖ వద్ద ఉంచడం వల్ల, ఆ నిధులను సకాలంలో వినియోగించుటకు వీలవుతుంది.
- నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుటకు ఉపయోగపడే డీజిల్ ఆయిల్ పంపుసెట్లు, నీటిని తీసుకెళ్ళే పైపులు, సూక్ష్మ నీటి సాగు పద్ధతితో సమన్వయపరచి, జాతీయ ఆహార భద్రతా పథకం మరియు వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం క్రింద ఆమోదింపబడిన ధరల కనుగుణంగా అమలు చేయవలయును.
- అత్యధికంగా నీటిని వినియోగించిన గ్రామాల్లో, నీటి సంరక్షణ పనులను ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి ప్రాజెక్టుతో అనుసంధానపరచి, చేపట్టబడును.

## అనుబంధం - 1

| క్ర. సంఖ్య | జిల్లా | క్లస్టర్ల సంఖ్య | మండలాల సంఖ్య | జోక్యం | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | కార్యాచరణ-1: నీటి కుంటలు/ చెక్ డ్యామ్‌ల నిర్మాణము | | | | | |
| | | | ఒక క్లస్టర్ = ఒక గ్రామం | సంఖ్య | DIPలో ప్రతిపాదించిన సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం | లబ్ధి చేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | శ్రీకాకుళం | 13 | 13 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 2 | విజయనగరం | 13 | 13 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 3 | విశాఖపట్నం | 13 | 13 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 4 | తూర్పుగోదావరి | 13 | 13 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 5 | పశ్చిమ గోదావరి | 12 | 12 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 6 | కృష్ణా | 18 | 18 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 7 | గుంటూరు | 18 | 18 | 455 | 3489 | 682.5 | 455 | 0.75 | 341.25 |
| 8 | ప్రకాశం | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| 10 | చిత్తూరు | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| 11 | వై.ఎస్.ఆర్. కడప | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| 12 | అనంతపురము | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| 13 | కర్నూలు | 48 | 48 | 1015 | 7784 | 1522.5 | 1015 | 0.75 | 761.25 |
| | **మొత్తం** | **387** | **387** | **9275** | **71126** | **13912.5** | **9275** | | **6956.25** |

## అనుబంధం - 2

| క్ర. సంఖ్య | జిల్లా | కార్యాచరణ-2: సమూహిక నీటి నిలువ కార్యక్రమాలు | | | | | | కార్యాచరణ-3: చెక్ డ్యాములు / సంబంధిత కార్యక్రమాలు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | DIPలో ప్రతిపాదించిన సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం (హెక్టార్లలో) | లబ్ధి చేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో | సంఖ్య | DIPలో ప్రతిపాదించిన సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం (హెక్టార్లలో) | లబ్ధి చేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | శ్రీకాకుళం | | | | | | | 20 | 537 | 80 | 40 | 0.5 | 10 |
| 2 | విజయనగరం | | | | | | | 20 | 537 | 80 | 40 | 0.5 | 10 |
| 3 | విశాఖపట్నం | | | | | | | 20 | 537 | 80 | 40 | 0.5 | 10 |
| 4 | తూర్పుగోదావరి | | | | | | | 20 | 537 | 80 | 40 | 0.5 | 10 |
| 5 | పశ్చిమ గోదావరి | | | | | | | 20 | 537 | 80 | 40 | 0.5 | 10 |
| 6 | కృష్ణా | | | | | | | 50 | 537 | 200 | 100 | 0.5 | 25 |
| 7 | గుంటూరు | | | | | | | 50 | 537 | 200 | 100 | 0.5 | 25 |
| 8 | ప్రకాశం | 5 | 161 | 50 | 25 | 20 | 100 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 5 | 161 | 50 | 25 | 20 | 100 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| 10 | చిత్తూరు | 5 | 161 | 50 | 25 | 20 | 100 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| 11 | వై.ఎస్.ఆర్. కడప | 5 | 161 | 50 | 25 | 20 | 100 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| 12 | అనంతపురము | 10 | 161 | 100 | 50 | 20 | 200 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| 13 | కర్నూలు | 10 | 161 | 100 | 50 | 20 | 200 | 200 | 1342 | 800 | 400 | 0.5 | 100 |
| | మొత్తం | 40 | 966 | 350 | 200 | | 800 | 1400 | 11810 | 5600 | 2800 | | 700 |

## అనుబంధం -3

| క్ర. సంఖ్య | జిల్లా | కార్యాచరణ 4 – భూగర్భ జల అభివృద్ధి మరియు రీచార్జి కార్యకలాపాలు | | | | | | కార్యాచరణ 5– నీటి వినియోగాన్ని మెరుగుపరుచుట మరియు నీటిని ఎత్తివేయు పరికరములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | DIPలో ప్రతిపాదించిన సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం (హె.లలో) | లబ్ధి చేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో | సంఖ్య | DIPలో ప్రతిపాదించిన సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం (హె.లలో) | లబ్ధి చేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | శ్రీకాకుళం | 20 | 537 | 30 | 20 | 0.2 | 4 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 2 | విజయనగరం | 20 | 537 | 30 | 20 | 0.2 | 4 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 3 | విశాఖపట్నం | 20 | 537 | 30 | 20 | 0.2 | 4 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 4 | తూర్పుగోదావరి | 20 | 537 | 30 | 20 | 0.2 | 4 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 5 | పశ్చిమ గోదావరి | 20 | 16 | 30 | 20 | 0.2 | 4 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 6 | కృష్ణా | 50 | 5384 | 75 | 50 | 0.2 | 10 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 7 | గుంటూరు | 50 | 5368 | 75 | 50 | 0.2 | 10 | 1000 | 3634 | 2000 | 1000 | 0.1 | 100 |
| 8 | ప్రకాశం | 200 | 5368 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 200 | 5368 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| 10 | చిత్తూరు | 200 | 5368 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| 11 | వై.ఎస్.ఆర్. కడప | 200 | 5368 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| 12 | అనంతపురము | 200 | 5389 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| 13 | కర్నూలు | 200 | 5368 | 300 | 200 | 0.2 | 40 | 1500 | 4171 | 3000 | 1500 | 0.1 | 150 |
| | మొత్తం | 1400 | 45145 | 2100 | 1400 | | 280 | 16000 | 50465 | 32000 | 16000 | | 1600 |

## అనుబంధం - 4

| క్ర. సంఖ్య | జిల్లా | మొత్తం | | | | | నిర్వహణ ఖర్చు= మొత్తం ఖర్చు లి 5% | Grand Total Col 9= col 7+8 col |
|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | నీటి పారుదల సామర్థ్యం (హె.లలో) | లబ్ధిచేకూరే రైతుల సంఖ్య | యూనిట్ ఖర్చు (సగటు) రూ. లక్షలలో | మొత్తం ఖర్చు రూ. లక్షలలో | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | శ్రీకాకుళం | 1495 | 2793 | 1515 | 1 | 455.25 | 22.76 | **478.01** |
| 2 | విజయనగరం | 1495 | 2793 | 1515 | 1 | 455.25 | 22.76 | **478.01** |
| 3 | విశాఖపట్నం | 1495 | 2793 | 1515 | 1 | 455.25 | 22.76 | **478.01** |
| 4 | తూర్పుగోదావరి | 1495 | 2793 | 1515 | 1 | 455.25 | 22.76 | **478.01** |
| 5 | పశ్చిమ గోదావరి | 1495 | 2793 | 1515 | 1 | 455.25 | 22.76 | **478.01** |
| 6 | కృష్ణా | 1555 | 2958 | 1605 | 1 | 476.25 | 23.81 | **500.06** |
| 7 | గుంటూరు | 1555 | 2958 | 1605 | 1 | 476.25 | 23.81 | **500.06** |
| 8 | ప్రకాశం | 2920 | 5673 | 3140 | 21 | 1151.25 | 57.56 | **1208.81** |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 2920 | 5673 | 3140 | 21 | 1151.25 | 57.56 | **1208.81** |
| 10 | చిత్తూరు | 2920 | 5673 | 3140 | 21 | 1151.25 | 57.56 | **1208.81** |
| 11 | వై.ఎస్.ఆర్. కడప | 2920 | 5673 | 3140 | 21 | 1151.25 | 57.56 | **1208.81** |
| 12 | అనంతపురము | 2925 | 5723 | 3165 | 21 | 1251.25 | 62.56 | **1313.81** |
| 13 | కర్నూలు | 2925 | 5723 | 3165 | 21 | 1251.25 | 62.56 | **1313.81** |
| | **మొత్తం** | **28115** | **53963** | **29675** | **0** | **10336.25** | **516.81** | **10853.06** |

# భూమి మరియు నీటి పరిరక్షణ (SWC)

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా భూమి మరియు నీటి పరిరక్షణ కార్యక్రమాలు ప్రతిపాదించడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా వాతావరణ స్థితి స్థాపకం మరియు నీటి పరిరక్షణ కార్యకలాపాలను వర్షాధారిత ప్రాంతాలలో ఉత్పాదకతను మెరుగుపరుచుటకు ప్రతిపాదించడం జరిగినది.

## ఉద్దేశ్యాలు

1. వర్షాధారిత వ్యవసాయ ప్రాంతాలలో నేలలో తేమ శాతం మెరుగు పరచుట.
2. వర్షపు నీటిని నిల్వ చేయడానికి కట్టడాలు నిర్మించి తద్వారా పంట పెరుగుదలలో క్లిష్టమైన దశల్లో సాగు నీరు అందించుట.
3. వర్షపు నీటి వృధా నివారించడం, సాగు ఖర్చు తగ్గించడం ద్వారా పంట దిగుబడి పెంచి తద్వారా వర్షాధార ప్రాంత రైతుల స్థితి గతులు మెరుగు పరచవలెను.

ఈ క్రింద తెలిపిన కార్యకలాపాలను **SWC** లో ప్రతిపాదించడం జరిగింది.

వర్షాధార ప్రాంతాలలో నేలను మెరుగు పరచి తద్వారా రైతుల ఆదాయం పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురము, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలో క్లస్టర్లుగా ప్రతిపాదించడం జరిగింది. ఒక్కొక్క క్లస్టర్ 500-1000 హెక్టార్లు లేదా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం MENREGS / IWMP వారి సమన్వయంతో నీటి పరివాహక ప్రాంతాన్ని నిర్ణయించుకోవడం జరిగింది.

- నేల ఆరోగ్యం మెరుగుపరచడం, నేల పరిరక్షణ మరియు జీవకణజాల సముదాయ ఉత్పత్తి అభివృద్ధి
- వాతావరణ విపత్తును రక్షిత నీటిపారుదల ద్వారా వర్షాధారిత పంటలలో కరువు నుంచి కాపాడుట

**2018-19 సం॥లో భూమి మరియు నీటి పరిరక్షణ పథకము అమలు చేయుటకు రూ. 520.00 లక్షలు కేటాయించబడినవి**

రూ. లక్షలలో

| క్ర.సంఖ్య | జిల్లా | బడ్జెట్ అంచనాలు 2018-19 | |
|---|---|---|---|
| | | భౌతికం | ఆర్థికం |
| 1 | ప్రకాశం | 312 | 65 |
| 2 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 360 | 75 |
| 3 | చిత్తూరు | 600 | 125 |
| 4 | అనంతపురము | 600 | 125 |
| 5 | వై.ఎస్.ఆర్. కడప | 216 | 45 |
| 6 | కర్నూలు | 408 | 85 |
| | మొత్తం | 2496 | 520 |